క్లుప్తంగా

కూరగాయల ధరలు

దిల్‌సుఖ్‌నగర్: సరూర్‌నగర్/వనస్థలిపురం రైతు బజార్‌లో ..టమోటా (లోకల్) ఒక కిలో రూ.17, (618 రకం) రూ.17, వంకాయ రూ.23, బెండ రూ.55, పచ్చిమిర్చి రూ.35, కాకరకాయ రూ.35, బీరకాయ రూ.45, కాలిఫ్లవర్ రూ.23, క్యాబేజీ రూ.9, క్యారెట్ రూ.19. దొండ రూ.35, ఆలుగడ్డ రూ.21, ఉల్లి రూ.17, గోకర రూ.40, దోస రూ.21, సొరకాయ రూ.15, పొట్లకాయ రూ.15, అరటి కాయ రూ.09, చిక్కుడు రూ.45, అర్వి రూ.70, మునగ రూ.75, చిలుకడ దుంప రూ.28. ఈ ధరలు నేటి ఉదయం 9 గంటల వరకు వర్తిస్తాయి.

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

సైదాబాద్: విద్యుత్ సంబంధిత మరమ్మతు పనుల కారణంగా ఆస్మాన్‌ఘడ్ ట్రాన్స్‌కో డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు డీఈ హన్మంత్‌రెడ్డి తెలిపారు.

◆ ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు..

రెయిన్‌బజార్ చమన్, గాంధీకా పుత్లా, మస్కతీ పార్క్, దక్కన్ ఫంక్షన్‌హాల్, కుమ్మరవాడి, జ్యోతీబాగ్, రజానగర్, రెయిన్‌బజార్, శ్రీనగర్‌కాలనీ, నెహ్రూనగర్, రామచంద్రానగర్, దరాబ్ జంగ్ కాలనీ, క్రీడా లేన్, హబీబ్‌నగర్ క్రాస్‌రోడ్స్, కమ్యూనిటీహాల్, ఇంద్రానగర్, రియాసత్‌నగర్, రాజనర్సింహానగర్, పిసల్‌బండ చౌరస్తా, రవూఫ్‌నగర్, జమాల్‌కాలనీ, అబుబకర్ మాస్క్, మొయిన్‌బాగ్, చిల్డ్రన్ జైల్, రక్షాపురం టింబర్ డిపో, అక్తర్ పీటీ పరిసర ప్రాంతాలు

◆ మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు..

జయానగర్, సైదాబాద్ 2ఆర్‌టీ, తిరుమల మెడికల్‌హాల్, వంశీ అపార్ట్స్, వెంగళరావ్ పీటీ పరిసర ప్రాంతాలు

◆ సాయంత్రం 4 గంటల నుండి 5 గంటల వరకు..

బిలాల్ మసీద్, మాధవినగర్, ఎల్లైసీ కాలనీ, ముంతాజ్ కాలనీ, డ్రీంపాయింట్, సైదాబాద్ కమ్యూనిటీహాల్, సైదాబాద్ కాలనీ, సైదాబాద్ పోలీస్‌స్టేషన్, ఫరాత్ కాలనీ, సపోటాబాగ్ పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని డీఈ వివరించారు.

శివపార్వతుల కల్యాణ మహోత్సవం బ్రోచర్ ఆవిష్కరణ



ఎల్‌బీనగర్: బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని వెంకటేశ్వరకాలనీలోని జైసంతోషిమాత దేవస్థానం ఆధ్వర్యంలో మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఈ నెల 18న నిర్వహించే శివపార్వతుల కళ్యాణమహోత్సవం బ్రోచర్‌ను కార్పొరేటర్ మొద్దులచ్చిరెడ్డి నివాసంలో శుక్రవారం దేవస్థాన కమిటీ సభ్యులతో కలసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాశివరాత్రి పర్వదినంను వైభంగా నిర్వహించేందుకు తన వంతు సహకారం ఉంటుందని తెలిపారు.

బీఆర్‌ఎస్ నియంతృత్వ పోకడలకు గుణపాఠం తప్పదు



కార్పొరేటర్ భాగ్యలక్ష్మిని హౌస్ అరెస్ట్ చేసిన మలక్‌పేట పోలీసులు

మలక్‌పేట: బీఆర్‌ఎస్ నియంతృత్వ పోకడలకు గుణపాఠం తప్పదని మూసారంబాగ్ బీజేపీ కార్పొరేటర్ భాగ్యలక్ష్మి అన్నారు. జీహెచ్‌ఎంసీకి నిధులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బీజేపీ అసెంబ్లీ ముట్టడికి పిలుపు ఇచ్చిన నేపథ్యంలో శుక్రవారం కార్పొరేటర్‌ను మలక్‌పేట పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సర్కార్ వైఫల్యాలను ప్రశ్నించేవారిని పోలీసులతో అడ్డుకుంటుందన్నారు.

సింథటిక్ వాటర్ ట్యాంక్‌లు ప్రారంభం



పార్కులో వాటర్ ట్యాంక్ ప్రారంభిస్తున్న బీజేపీ నేత మధుసూదన్‌రెడ్డి

మలక్‌పేట: బీజేపీ మలక్‌పేట జాయింట్ కన్వీనర్ గౌలికర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో మూసారంబాగ్ డివిజన్‌లోని ఎస్‌బీఐ ఆఫీసర్స్ కాలనీ, ఎస్‌బీహెచ్ కాలనీ, శాలివాహననగర్ పార్కుల్లో సింథటిక్ వాటర్ ట్యాంక్‌లు ఏర్పాటు చేశారు. ఆ పార్టీ భాగ్యనగర్ జిల్లా అధ్యక్షుడు సంరెడ్డి సురేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి సందడి సురేందర్‌రెడ్డి, జిల్లా నేత బొక్క మధుసూదన్‌రెడ్డిలు హాజరై శుక్రవారం వాటర్ ట్యాంక్‌లు ప్రారంభించారు.

టెండర్లు లేకుండా పనులు అప్పగింత!

అనుమానాలు రేకెత్తిస్తున్న పాలకవర్గం తీరు



చెత్తమయంగా మారిన మార్కెట్ ప్రాంగణం



మార్కెట్‌లో పేరుకుపోయిన చెత్తకుప్పలు

చాదర్‌ఘాట్: మలక్‌పేటలోని హైదరాబాద్ వ్యవసాయ మార్కెట్ పాలకవర్గం వ్యవహార తీరుపై పలువురు అనుమానాలు లేవనెత్తుతున్నారు. మార్కెట్‌లో గత 30 సంవత్సరాలుగా ఏ పనినైనా టెండర్ ద్వారా అప్పగించేవారు. కానీ 41 ఎకరాల మార్కెట్ ప్రాంగణంలో చెత్త లిఫ్టింగ్ పనులను ఎలాంటి టెండర్ లేకుండా ఒకరికే అప్పగించడంలో ఆంతర్యమేమిటని మార్కెట్‌లో గుసగుసలాడుకుంటున్నారు. మార్కెట్ చెత్త తరలింపు పనుల కోసం జీహెచ్‌ఎంసీతో ఒప్పందం చేసుకుంటామని ప్రకటించిన పాలకవర్గం అందుకు భిన్నంగా ఎలా నిర్ణయాలు తీసుకుంటారని ప్రశ్నిస్తున్నారు. నెలకు రూ.లక్షల్లో బిల్లుగా చెల్లించే పనులు అసలు టెండరు ప్రక్రియ లేకుండా అప్పగించడంలో పాలకవర్గం ఉద్దేశం అర్థం కావడంలేదంటున్నారు. ఇదిలా ఉండగా టెండర్ లేకుండా పనిని పొందిన వ్యక్తి చెత్త తరలింపులో ఉదాసీనంగా వ్యవహరిస్తున్నాడని ఆరోపణలు వస్తున్నాయి. మార్కెట్‌లో ఎక్కడ చూసినా చెత్తకుప్పలే దర్శనమిస్తున్నాయి. ఇప్పటికైనా పాలకవర్గం మార్కెట్ సమస్యలపై తగిన శ్రద్ధ చూపాలని వ్యాపారులు, వినియోగదారులు కోరుతున్నారు.

దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించడానికి కృషి

మూసారంబాగ్ డివిజన్ కార్పొరేటర్ భాగ్యలక్ష్మి



మలక్‌పేట: దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించడానికి కృషి చేశానని మూసారంబాగ్ డివిజన్ కార్పొరేటర్ భాగ్యలక్ష్మి మధుసూదన్‌రెడ్డి తెలిపారు. కార్పొరేటర్‌గా రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా తాను చేసిన అభివృద్ధి పనుల వివరాలు శుక్రవారం 'సాక్షి'తో పంచుకున్నారు. ఆమె మాట్లాడుతూ రూ. 8 కోట్లతో రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, కమ్యూనిటీహాళ్లు, త్రాగునీటి పైపు లైన్లు, పార్కులు అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. సంజీవయ్యనగర్‌లో ఏళ్ల తరబడి వివాదంలో ఉన్న కమ్యూనిటీహాల్ నిర్మాణం చేశామన్నారు. ప్రభుత్వ భూములు కబ్జాకు గురికాకుండా నిరంతర పర్యవేక్షణ చేస్తున్నామని తెలిపారు. సర్కార్ బడుల్లో సౌకర్యాలు మెరుగుపరచడానికి, దేవాలయాలలో మౌళిక వసతులు కల్పించడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇంకా పెండింగ్‌లో ఉన్న వాటిని సత్వరమే పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

అసెంబ్లీని సందర్శించిన లోటస్ ల్యాప్ విద్యార్థులు



అసెంబ్లీ ఆవరణలో ఎమ్మెల్యేలతో లోటస్ ల్యాప్ విద్యార్థులు

చైతన్యపురి: తెలంగాణ అసెంబ్లీని దిల్‌సుఖ్‌నగర్‌లోని లోటస్‌ల్యాప్ విద్యార్థులు శుక్రవారం సందర్శించారు. క్షేత్ర పర్యటనలో బాగంగా చారిత్రక, రాజకీయ నేపథ్యం ఉన్న శాసనసభను సందర్శించిన తమ విద్యార్థులు నేరుగా సమావేశాలను తిలకించారని పాఠశాల ఛైర్మన్ లయన్ డాక్టర్ కోమటిరెడ్డి గోపాల్‌రెడ్డి తెలిపారు. వ్యవసాయ రంగం, పోడు భూముల వ్యవసాయం, నూనె ఉత్పత్తుల గురించి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రసంగాన్ని విన్నారని, మంత్రులు, ఎమ్మెల్యేలను పరిచయం చేసుకున్నారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ మాధవి, అద్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పాలకమండలి సభ్యుల ప్రమాణస్వీకారం



హరిహరక్షేత్ర అయ్యప్పదేవాలయం నూతన డైరక్టర్లతో వంగా మధుసూదన్‌రెడ్డి

హస్తినాపురం: దేవాలయం అభివృద్ధి కోసం అందరూ కలిసి కట్టుగా పనిచేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాల్సిన బాధ్యత ఆలయ ధర్మకర్తలపై ఉందని హరిహరక్షేత్ర అయ్యప్ప దేవాయల కమిటీ వ్యవస్థాపక ఛైర్మన్, చంపాపేట డివిజన్ కార్పొరేటర్ వంగా మధుసూదన్‌రెడ్డి అన్నారు. హరిహరక్షేత్ర అయ్యప్ప దేవాలయం నూతన ధర్మకర్తలుగా నియమితులైన వారిని శుక్రవారం దేవాలయంలో నూతన పాలకమండలి ప్రమాణస్వీకారం జగద్గురు విద్యారణ్య భారతి స్వామీజీ ఆశీస్సులతో ఆలయ వ్యవస్థాపక ఛైర్మన్ వంగామధుసూదన్ రెడ్డి సమక్షంలో చేశారు.

'హ్యుమానిటీ యునైటెడ్' కు కేరళ సీఎం అభినందనలు

మలక్‌పేట: విశ్వ హుమానిటీ యునైటెడ్ ఇంటర్నేషనల్ రాయల్ కౌన్సిల్ ప్రపంచ శాంతి కోసం చేస్తున్న కృషిని అభినందిస్తూ కేరళ ముఖ్యమంత్రి పినారయి విజయన్ లేఖ రాశారని కౌన్సిల్ మేనేజింగ్ డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ వీజేఈ క్యారోలిన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మే1వ, తేది నుంచి 18 రోజులు పాటు వర్చువల్‌గా వివిధ దేశాల ప్రముఖులతో నిర్వహిస్తున్న ప్రపంచశాంతి శిఖరాగ్ర సదస్సు-2023 ప్రజల జీవితాలలో ఎంతో మార్పు తీసుకరావాలని ఆకాంక్షించారన్నారు. వివిధ దేశాల నాయకులు, ప్రపంచ ప్రఖ్యాత యూనివర్సిటీలు తమ సందేశాలు పంపించాయని క్యారోలిన్ తెలిపారు.

సమస్యల పరిష్కారానికే శక్తి కేంద్ర కార్నర్ మీటింగ్



ప్రజాగోస బీజేపి భరోసా కార్నర్ మీటింగ్‌లో ప్రసంగిస్తున్న సామరంగారెడ్డి

చైతన్యపురి: క్షేత్ర స్థాయిలో సమస్యలు తీసుకుని పరిష్కారం అయ్యేలా భరోసా ఇచ్చేందుకే బీజేపి ప్రజాగోస శక్తి కేంద్ర కార్నర్ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు రంగారెడ్డి అర్బన్ జిల్లా బీజేపి అధ్యక్షుడు సామరంగారెడ్డి తెలిపారు. ఇందులో బాగంగా గడ్డి అన్నారం కార్పొరేటర్ బద్దం ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ప్రగతినగర్‌లో కార్నర్ మీటింగ్ నిర్వహించారు. బీజేపి రాష్ట్ర నాయకుడు మోహన్‌రెడ్డితో కలసి సామరంగారెడ్డి ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. సరూర్‌నగర్ చెరువు సుందరీకరిస్తామని ఎనిమిది సంవత్సరాలు అయినా తెలంగాణ ప్రభుత్వం ఇంత వరకు పనులు ప్రారంభించలేదని సామ ఆరోపించారు. చెరువు నీటిలో నేరుగా కలవటం వల్ల సమీప కాలనీలు ప్రజలు దుర్గందం సమస్య, దోమలు, మలేరియా వంటి వైరల్ జ్వరాల బారిన పడుతున్నారని అన్నారు.

సాయి ఆలయంలో ముగిసిన పవిత్రోత్సవం



దిల్‌సుఖ్‌నగర్ సాయిబాబా ఆలయంలో పవిత్రోత్సవాల సందర్భంగా నిర్వహిస్తున్న పూజలు

చైతన్యపురి: దక్షిణ షిరిడిగా ప్రసిద్ధి చెందిన దిల్‌సుఖ్‌నగర్‌లోని సాయిబాబా ఆలయంలో మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న పవిత్రోత్సవం శుక్రవారం ముగిసింది. చివరిరోజు ప్రాతఃకాల పూజ, ఆవాహిత దేవతాహోమాలు, జయాది హోయం, మహాపూర్ణాహుతి, అష్టోత్తర శత కలశాభిషేకం, అఖండ బలి, దేవాలయ సంప్రోక్షణ తదితర కార్యక్రమాలు నిర్వహించినట్లు ఆలయ ఛైర్మన్ గుండ మల్లయ్య తెలిపారు. ఆలయ కమిటి వైస్ ఛైర్మన్ బివి శ్యామ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి పూర నరసింహగుప్త పాల్గొన్నారు.

పల్లం రాముకు పలువురి జన్మదిన వేడుకలు



ఎల్‌బినగర్: ఆంధ్రప్రదేశ్ బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ పల్లం రాము జన్మదిన వేడుక శుక్రవారం బిఎన్‌రెడ్డిలోని ఆయన నివాసంలో హై ద్రాబాద్ రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో సంఘ అధ్యక్షులు సమిరెడ్డి భుజంగరెడ్డి, నాయకులు రామ్మోహన్, అంజిబాబు, వింజమూరి శ్రవణ్‌రెడ్డి, రితిక్‌రెడ్డి, పవన్‌రెడ్డి, సంతోష్ రెడ్డి, పృథ్వీరెడ్డి, నరేందర్‌చారి పాల్గొన్నారు.

ఘనంగా విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం



నాగోలు: నాగోలు డివిజన్ పరిధిలోని శ్రీ గణేష్ నగర్ కాలనీలో శ్రీలక్ష్మీ గణపతి-దుర్గా భవానీ సమేత మల్లికార్జున స్వామి వారి దేవాలయంలో శుక్రవారం విగ్రహ, శిఖర, ధ్వజ ప్రతిష్ఠా మహోత్సవంఘనంగా నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమంలో టీపీసీసీ ప్రతినిధి, ఎల్‌బీనగర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జక్కిడి ప్రభాకర్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాలనీ అధ్యక్షులు మల్లికార్జునరావు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేటర్ హౌస్ అరెస్ట్



నర్సింహగుప్తను పోలీసులు హౌస్ అరెస్ట్ చేస్తున్న దృశ్యం

చైతన్యపురి: జీహెచ్‌ఎంసి నిధులు మంజూరు చేయాలన్న డిమాండ్‌తో బీజేపి చలో అసెంబ్లీ పిలుపు ఇచ్చిన నేపథ్యంలో చైతన్యపురి పోలీసులు సోమవారం స్థానిక కార్పొరేటర్ రంగా నర్సింహగుప్తను హౌస్ అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఒక ప్రజాప్రతినిధిగా నిధులు మంజూరు చేయాలని గతంలో పలు సందర్భాలలో ఆందోళనలు చేశామని, నిధులు మంజూరు చేయకుండా టీఆర్‌ఎస్ ప్రభుత్వం కార్పొరేటర్లను అరెస్ట్ చేయటం సిగ్గు చేటని విమర్శించారు. ప్రభుత్వం బీజేపి కార్పొరేటర్లపై కక్ష కట్టి అరాచకాలకు పాల్పడుతందన్నారు.

ఘనంగా శివ మహాపడి పూజ



లింగోజిగూడ: ఎల్‌బీనగర్‌లోని ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో శివ గురు స్వామి కొప్పుల కాటం రాజు గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శివ శక్తి అన్నదాన సేవ సమితి ఆధ్వర్యంలో శివ మహా పడి పూజ, జ్యోతిర్ముడి నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమల్లాలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి పాల్గొన్నారు.

ఐఎస్‌సదన్ కార్పొరేటర్ హౌస్ అరెస్ట్



ఐఎస్‌సదన్ కార్పొరేటర్ జంగం శ్వేతమధుకర్ రెడ్డిని హౌజ్‌అరెస్ట్ చేసిన పోలీసులు

సైదాబాద్: ప్రజాస్వామ్యయుతంగా నిరసనలు తెలపడాన్ని కూడా తెలంగాణ ప్రభుత్వం అడ్డుకోవటం సరికాదని ఐఎస్‌సదన్ డివిజన్ కార్పొరేటర్ జంగం శ్వేతరెడ్డి అన్నారు. శుక్రవారం బీజేపీ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు నిరసన కార్యక్రమానికి తరలివెలుతున్న కార్పొరేటర్‌ను, బీజేపీ భాగ్యనగర్ జిల్లా ఉపాధ్యక్షుడు జంగం మధుకర్‌రెడ్డిని సరూర్ నగర్ పోలీసులు హౌజ్‌అరెస్ట్ చేసారు. వారు బయటకు వెళ్లకుండా వైశాలీనగర్‌లోని ఇంటి వద్ద పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేసారు.

ప్రత్యేక నిధులు కోరితే అక్రమ నిర్బంధాలా



హౌస్ అరెస్ట్‌లో ఉన్న కార్పొరేటర్ మెద్దు లచ్చిరెడ్డితో బీజేపీ కమిటీ సభ్యులు

చంపాపేట: గ్రేటర్ హైద్రాబాద్‌కు ప్రత్యేక నిధులు కెటాయించాలని బీజేపీ ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం చేపట్టేందుకు సమాయత్తం అవుతున్న తమను ముందస్తు అక్రమ అరెస్టులు చేయటం ఎంత వరకు సమంజసమని బిఎన్‌రెడ్డి డివిజన్ కార్పొరేటర్ మెద్దు లచిృరెడ్డి ప్రశ్నించారు. శుక్రవారం బీజేపీ అధాష్ఠానం పిలుపు మేరకు ఆయన ఆధ్వర్యంలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి సన్నద్ధఅవుతున్నట్లు తెలుసుకున్న పోలీసులు లచ్చిరెడ్డిని హౌస్ అరెస్ట్ చేశారు. అరెస్ట్ అయినవారిలో డివిజన్ బీజేపీ ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి, సభ్యులు శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

విద్యార్థుల చదువు, ఆటపాటలకు ప్రాధాన్యం



నాగోలు: భాష్యం విద్యా సంస్థల యాజమాన్యం చదువుతో పాటు ఆట పాటలకు ప్రాముఖ్యత ఇస్తారని ప్రముఖ్య కొరియోగ్రాఫర్ కపిల్, పాఠశాల జడ్ఈఓ అంకమ్మరావు అన్నారు. భాష్యం పాఠశాల వెస్టర్న్ డాన్స్ కాంపిటీషన్స్ నగరంలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న కొరియోగ్రాఫర్ కపిల్, పాఠశాలల జడ్ఈఓ అంకమ్మరావు, వివిధ బ్రాంచిల ప్రిన్సిపాల్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భాష్యం విద్యార్థులను అన్ని రంగాలలో సమర్థులుగా తీర్చిదిద్దుతామని తెలిపారు.

తాళం వేసిన ఇళ్లే టార్గెట్..



స్వాధీనం చేసుకున్న సొత్తును పరిశీలిస్తున్న ఎల్‌బీనగర్ డీసీపీ సాయిశ్రీ



పోలీస్‌లు అరెస్టు చేసిన నిందితులు

● ముగ్గురు నేరస్తులు అరెస్టు
● రూ.8 లక్షల విలువైన సొత్తు స్వాధీనం

నాగోలు: తాళాలు వేసిన ఇండ్లను లక్ష్యంగా చేసుకుని రాత్రి సమయాల్లో చోరీలకు పాల్పడుతున్న ముగ్గురు నిందితులను మీర్‌పేట్ పోలీస్‌లు అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ. 8 లక్షల విలువైన బంగారు, వెండి ఆభరణాలు ఇతర వస్తువులను స్వాధీనం చేసుకుని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. శుక్రవారం ఎల్‌బీనగర్ డీసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎల్‌బీనగర్ డీసీపీ సాయిశ్రీ తెలిపిన మేరకు.. అంబర్‌పేట,రామంతపూర్, గణేష్‌నగర్ కాలనీ చెందిన మునితన్ ఆకాష్‌కుమార్(21) కార్పెంటర్‌గా పనిచేస్తున్నాడు. రాజేంద్రనగర్ ఉప్పర్‌పల్లికి చెందిన పోలోజు అభిలాష్(24) డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. అదే ప్రాంతానికి చెందిన చిలుకూరు సందీప్‌కుమార్(23) ర్యాపిడో డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఈక్రమంలో ఆకాష్‌కుమార్‌ను రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరధిలో పోక్సో కేసులో అరెస్టుచేసి జువైనల్ హోమ్‌కు తరలించారు. అభిలాష్‌ను చోరీ కేసులో పోలీస్‌లు అరెస్టు చేసి జువైనల్ అబ్జర్వేషన్ హోమ్‌కు తరలించారు. ఇద్దరూ అక్కడ కలసి మంచి స్నేహితులయ్యారు. హోమ్‌నుంచి వచ్చిన తరువాత సందీప్‌కుమార్‌తో పరిచయం పెంచుకున్నారు. ముగ్గురూ చిన్న చిన్న దొంగతనాలు చేసేవారు. ఈ క్రమంలో రాత్రి పూట తాళాలు వేసిన ఇండ్లలో దొంగతనాలకు చేసేవారు. మీర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో రాత్రిపూట ఓ ఇంట్లో చోరీ చేశారు. ఆర్‌ఎన్‌రెడ్డినగర్‌కు చెందిన సతీష్ ఇంట్లో చోరీ చేశారు. ఊరెళ్లిన వారు ఫిబ్రవరి 5 వ తేదీన తిరిగి వచ్చే సరికి ఇంటికి తాళం పగులగొట్టి అతని ఇంట్లో బంగారు, వెండి ఆభరణాలు, నగదు మాయమైనట్లు గమనించారు. దీంతో బాధితుడు మీర్‌పేట పోలీస్‌లకు ఫిర్యాదు చేశాడు. శుక్రవారం బాలాపూర్ ఎక్స్ రోడ్డు వద్ద నిందితులు దొంగిలించన వస్తువులతో పారిపోతుండగా పోలీస్‌లు వారిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి 87 గ్రాముల బంగారు ఆభరణాలు, 928 వెండి అభరణాలు, సోనీ హ్యాండ్ కెమెరా, మెటర్ సైకిల్‌ల స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించారు. ఆకాష్‌కుమార్‌పై నగరంలో వివిధ పోలీస్ స్టేషన్ పరిధిలోని 8 జువైనల్ కేసులు నమోదయ్యాయి, సందీప్‌కుమార్ పైప పలు కేసులు ఉన్నట్లు పోలీస్‌లు తెలిపారు. కేసును చేధించిన సిబ్బందికి డీసీపి రివార్డులు అందజేశారు.

బీఆర్‌ఎస్ అవినీతి పాలనకు చరమగీతం పాడటం



మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు సురేందర్‌రెడ్డి

మలక్‌పేట: రాష్టంలో బీఆర్‌ఎస్ అవినీతి పాలనకు ప్రజలు చరమగీతం పాడటం ఖాయమని బీజేపీ ఎస్సీ మోర్చా జాతీయ ప్రధానకార్యదర్శి ఎస్. కుమార్ అన్నారు. 'ప్రజా గోస బీజేపీ భరోసా' ప్రోగామ్‌లో భాగంగా శుక్రవారం మూసారంబాగ్ డివిజన్ వెస్ట్‌ప్రశాంత్‌నగర్ నిర్వహించిన శక్తికేంద్రాల కార్నర్ మీటింగ్‌కు ఆయన హాజరయ్యారు. పోలింగ్ బూత్ కమిటీ, శక్తి కేంద్రాల ఇన్‌చార్జిలు, వాకర్స్, కాలనీవాసులతో మాట్లాడుతూ.. కేసీఆర్ ప్రజా వ్యతిరేక వి ధానాలు వివరించి ప్రజలను చైతన్య పరచాలన్నారు.

బెదిరించి ట్రాన్స్‌పోర్ట్ వాహనాన్ని తీసుకెళ్లారు

చాదర్‌ఘాట్: ట్రాన్స్‌పోర్ట్ వాహనాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లిన సంఘటన చాదర్‌ఘాట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం జరిగింది. డీఐ బాలగోపాల్ కథనం ప్రకారం.. గురువారం అర్ధరాత్రి తుక్కుగూడ నుంచి ఎల్‌బీనగర్‌కు వెలుతుండగా మలక్‌పేట ఏరియా ఆసుపత్రి వద్దకు రాగానే గుర్తు తెలియని ముగ్గురు వ్యక్తులు బైక్‌పై వచ్చి వాహనాన్ని అటకాయించి డ్రైవర్‌ను బెదిరించి వాహనాన్ని తీసుకువెళ్లారు. డ్రైవర్ రాజు వెనుక నుంచి వాహనం పైకి ఎక్కడాన్ని గమనించిన వాళ్లు అతడిని క్యాబిన్‌లో కూర్చోపెట్టుకొని ఓల్డ్‌మలక్‌పేట వద్ద దించి వాహనంతో పరారయ్యారు.

జీహెచ్‌ఎంసీకి ప్రత్యేకంగా నిధులు కేటాయించాలి

మన్సూరాబాద్: రాష్ట్ర ప్రభుత్వం జీహెచ్‌ఎంసీకి ప్రత్యేకంగా నిధులు కేటాయించి, శివారు ప్రాంతాల అభివృద్ధికి సహకరించాలని మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మారెడ్డి డిమాండ్‌చేశారు. మన్సూరాబాద్‌లోని తన కార్యాలయంలో శుక్రవారం కార్పొరేటర్ మాట్లాడుతూ జీహెచ్‌ఎంసీకి నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ అసెంబ్లీ ముట్టడీ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. మిగులు బడ్జెట్ ఉన్న జీహెచ్‌ఎంసీని అప్పుల పాలు చేశారని మండిపడ్డారు. ముందస్తు అరెస్టులు, హౌజ్ అరెస్టులు చేస్తున్న వాటన్నింటిని తప్పించుకోని రాష్ట్ర అసెంబ్లీ గేటును తాకి అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేశామన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి



చైతన్యపురి: గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన చైతన్యపురి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్ఐ కృష్ణయ్య తెలిపిన మేరకు.. గురువారం రాత్రి చైతన్యపురి మెట్రో స్టేషన్ ఫుట్‌పాత్‌పై ఓ వ్యక్తి అపస్మారక స్థితిలో ఉండటాన్ని గుర్తించిన కొందరు స్టేషన్‌లో సమాచారం ఇచ్చారు. 108 సిబ్బంది వచ్చి పరిశీలించగా అప్పటికే మృతిచెంది ఉన్నట్లు గుర్తించారు. మృతుడి వయసు సుమారు 50 సంవత్సరాలు ఉంటాయని, ఎవరనేది ఎటువంటి ఆధారాలు లభ్యం కాలేదని అన్నారు. మృతదేహాన్ని ఉస్మానియా మార్చురీకి తరలించామన్నారు.

సిటీ బస్ ఢీకొని ఒకరి మృతి

చైతన్యపురి: సిటీబస్ ఢీకొని ఓ బైకిస్ట్ మృతిచెందిన సంఘటన సరూర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కర్మన్‌ఘాట్‌లో చోటుచేసుకుంది. ఎస్ఐ రమేష్‌నాయక్ తెలిపిన వివరాలు...ఉప్పుగూడ శివాజీనగర్‌లో నివసించే కాసిగారి సంతోష్‌కుమార్ (42) ఫ్లెక్సీ బ్యానర్ డిజైనర్. శుక్రవారం ఉదయం భార్య మాధవి పిల్లలతో కలసి మీర్‌పేట గాయత్రినగర్‌లోని బంధువుల గృహప్రవేశానికి వెళ్లాడు. పూజ అనంతరం కూతురు హరిప్రియను పాఠశాలలో వదిలేందుకు సంతోష్‌కుమార్ కాంచన్‌బాగ్‌లోని డిఫెన్స్ ల్యాబ్ స్కూల్‌కు తనబైక్‌పై వెళ్లాడు. తిరిగి గాయత్రినగర్ బైక్‌పై వస్తుండగా కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవాలయం సమీపంలో రోడ్డు దాటుతున్న గుర్తుతెలియని మహిళను ఢీకొట్టాడు. దీంతో కిందపడిపోగా అదే సమయంలో వేగంగా వెనక నుంచి వచ్చిన ఆర్‌టీసీ మెట్రో సిటీబస్ ఢీకొట్టి ఆగకుండా వెళ్లింది. ఈఘటనలో బస్ ముందు చక్రం సంతోష్‌కుమార్ తలపై నుంచి వెళ్లగా అక్కడికక్కడే మృతిచెందాడు. అతని వద్ద ఉన్న సెల్‌ఫోన్ ద్వారా బార్య మాధవికి సమాచారం ఇచ్చారు. మృతుడి భార్య పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. సీసీ పుటేజ్ ఆధారంగా ప్రమాదానికి కారణమైన బస్‌ను గుర్తించామన్నారు.